తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
07 జూలై 2026
పేజీలు : 8
Follow :

# ముఖ్యమంత్రి బహిరంగ సభకు జిల్లా యంత్రాంగం

# పూర్తి సన్నద్ధం

## సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్ల పై అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 06 ( జనంసాక్షి)**
జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటన కోసం అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం(మత్కేపల్లి) వద్ద నిర్వహించనున్న బహిరంగ సభ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో మిగతా 2లో





# భద్రాచలంలో పర్యటించిన డీజీపీ సీవీ ఆనంద్

**భద్రాచలం జూలై 06 (జనంసాక్షి)**
రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ సోమవారం భద్రాచలంలో పర్యటించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన కొత్తగూడెం, మణుగూరులో జరిగిన అధికారిక కార్యక్రమాలు ముగిసిన అనంతరం భద్రాచలం చేరుకున్నారు. అనంతరం యటపాకలో సీతారామ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన తమ కుటుంబ వ్యక్తిగత వేడుకల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు మహబూబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుతో పాటు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఓటు పరిరక్షణకు బీఎల్‌ఏలు అప్రమత్తంగా పనిచేయాలి

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**చింతపల్లి, జులై 06 (జనంసాక్షి)**
ఎస్ఐఆర్ ఓటరు జాబితా సవరణలో అర్హుల ఓటు రక్షణకు బీఎల్‌ఏలు, కాంగ్రెస్ నాయకులు బాధ్యతగా పనిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు ..చింతపల్లి మండల కేంద్రంలో ఎస్ఐఆర్ ఓటరు జాబితా సవరణలో అర్హుల ఓటు సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ బిఎల్‌ఓలతో సమన్వయం చేసుకుంటూ ప్రతి బూత్‌లో ఓటరు జాబితాను పరిశీలించాలని, అర్హుల పేర్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల వివరాలు సరిచూసి బూత్ స్థాయిలో పటిష్ట వ్యవస్థను నిర్మించాలని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని, ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జటావత్ హరి నాయక్, మాజీ ఎంపీపీలు కొండూరు భవాని పవన్ కుమార్, రవి నాయక్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, మాజీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజీ జడ్పీటీసీలు జంగిటి నర్సింహా, మాస భాస్కర్, మాజీ ఎంపీటీసీ ఎరుకల వెంకటయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ ఎస్ ఐ ఆర్ కోఆర్డినేటర్ కొర్ర రాంసింగ్ నాయక్, సర్పంచ్లు కసారపు శ్వేత శ్రీనివాస్, యాచారం యాదిగౌడ్ మరియు బిఎల్‌ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించాలి

**తుంగతుర్తి జులై 6 (జనంసాక్షి)**
కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృషి చేయాలని స్థానిక శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు, సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని తొమ్మిది మండలాలకు సంబంధించి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు ఈ సందర్భంగా 144 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు జిల్లా మంత్రులు కూడా ఆమోదించారని ఈ విషయంపై ఎవరు కూడా అధైర్యపడవద్దని అన్నారు, పాత మండల అధ్యక్షులను కలుపుకొని పార్టీ ప్రతిష్ట కోసం కోసం పనిచేయాలన్నారు, గ్రామంలోని సీనియర్లను జూనియర్లను కలుపుకొని గ్రామ శాఖ కమిటీలను కూడా ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు, అంతేకాక ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఎవరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకుండా ఎప్పటికప్పుడు బిఎల్‌ఓ లను సంప్రదిస్తూ ఓటు చేజారి పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత మండల అధ్యక్షులపై ఉందన్నారు, తాను ఉద్యమ కారుడుగా పనిచేశానని ఎవరి బెదిరింపులకు లొంగనని తాను వ్యక్తి కాదని ఒక శక్తి అని అన్నారు, మండల అధ్యక్షులు మార్పు జరగదని ఆ విషయాన్ని అందరూ గుర్తించాలని అన్నారు, కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని అందులో భాగంగా మహిళలకు తమ ప్రభుత్వంలో ప్రాముఖ్యత ఇచ్చినట్లు తెలిపారు అందులో భాగంగా మహిళల పేరు మీదనే ఇందిరమ్మ గృహాలు, 2 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 రూపాయలకే సిలిండర్,సన్న బియ్యం పంపిణీ, చేస్తున్నామని అన్నారు, అంతకుముందు మండల కేంద్రంలోని గిరిజన బాలికల పాఠశాలలో నాలుగు కోట్ల వ్యయంతో తలపెట్టిన విద్యార్థి వసతి గృహం భవనానికి శంకుస్థాపన చేశారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మెస్చార్జీలు పెంచడంతోపాటు వసతి గృహాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టారని అన్నారు, అంతేకాక పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తిరుమలగిరిలో నిర్మిస్తున్నట్లు తెలిపారు, తమ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు గతంలో గిరిజన పాఠశాలలు తాను పర్యవేక్షణ చేసినప్పుడు పరిస్థితులు అధ్వానంగా ఉండేవని ఈ విషయాన్ని అసెంబ్లీలో కూడా ప్రస్తావించానని మళ్లీ తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు, ఉపాధ్యాయులు పేద విద్యార్థుల సంక్షేమం కోసం పని చేయాలని సూచించారు, పాఠశాలలో విద్యార్థులు రాష్ట్ర ర్యాంకు సాధిస్తే 50,000 రూపాయలు బహుమతిగా అందిస్తానని తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆయా మండలాల అధ్యక్షులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గురుకుల ఆర్ సి ఓ జాను నాయక్, ప్రిన్సిపాల్ అరుణ, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, జయసుధ, తుంగతుర్తి గ్రామ సర్పంచ్ సాయిబాబా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేగటి రవి గౌడ్, పచ్చిపాల వెంకన్న, సుంకరి జనార్ధన్, మల్లారెడ్డి, వెంకటేశం, సుధాకర్ రెడ్డి, నాయకులు దాసరి శ్రీను, మాచర్ల అనిల్ వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి బహిరంగ సభకు జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం

సభ ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించి, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కోసం పకడ్బంది చర్యలపై వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జూన్ 30న భారీ బహిరంగ సభ నిర్వహించి రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ, అప్పటి భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. ఉప ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమీక్షలో కూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత కొత్త తేదీని నిర్ణయిస్తామని వెల్లడించినట్లు తెలిపారు.వాతావరణ శాఖ జూలై 6వ తేదీ వరకు భారీ వర్షాల సూచనలు ఇచ్చిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పరిస్థితులను నిరంతరం పరిశీలించిందన్నారు. అయితే ఊహించినంతగా వర్షాలు నమోదు కాకపోవడంతో సభ నిర్వహించాల్సిన ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రౌండ్ పరిస్థితులను అంచనా వేస్తున్నామని అన్నారు.



ప్రస్తుతం సభా ప్రాంగణం దాదాపు పూర్తిగా ఎండిపోయి కార్యక్రమం నిర్వహించేందుకు అనుకూలంగా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు, ప్రాంగణ పరిస్థితులు, ఇతర అంశాలపై వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన తేదీని ప్రభుత్వం త్వరలో అధికారికంగా ఖరారు చేస్తుందని, తేదీ నిర్ణయమైన వెంటనే ప్రజలకు అధికారిక సమాచారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అప్పటివరకు అన్ని శాఖలు పూర్తి సన్నద్ధతతో ఉండి అవసరమైన ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని మిగిలిన పనులు సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగు దొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్ ఫీజు రాయితీ కల్పించాలి

**పి.ఏ.పల్లి,జూలై 06(జనంసాక్షి)**

నల్గొండ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ప్రైవేట్ స్కూల్లో ఫీజు రాయితీ సర్కులర్ తక్షణమే జారీ చేయాలని నల్లగొండ జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో సోమవారం పి.ఏ.పల్లి మండల కేంద్రంలో జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూ,పి.ఏ.పల్లి మండల విద్యాధికారి దన్నె రాజు కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నిరంతరం ప్రజా సమస్యల కోసం వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,ఇతర జిల్లాల మాదిరిగా ప్రైవేట్ పాఠశాలలో ఫీజు రాయితీ సర్కులర్ తక్షణమే జారీచేయాలని జర్నలిస్టులు అన్నారు. కార్యక్రమంలో సదానందం,అచ్యుత్ కుమార్, భాషిపాక రవి,సాయి,తిరుమల్,అమరేందర్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ బడుల్లో ఫీజు రాయితీ కల్పించాలి

**జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సర్క్యులర్ జారీ చేయాలి**

**టీయూడబ్ల్యూజే(ఐజేయూ)దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు**

**కొండమల్లేపల్లి, జులై 6 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని నల్గొండ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ పిలుపు మేరకు మండల వ్యాప్తంగా టీయూడబ్ల్యూజేఐజేయూ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు ఆధ్వర్యంలో సోమవారం జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టి మండల విద్యాధికారి నాగేశ్వరరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి సంవత్సరం జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కొనసాగించాలని కోరారు. జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు తక్కువ వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొంతమంది నెలవారీ స్థిర ఆదాయం లేక కుటుంబాలను పోషించడంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పిల్లల చదువుల ఫీజులు భరించడం కష్టంగా మారుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల కుటుంబాల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని 2026?27 విద్యా సంవత్సరంలో కూడా ప్రత్యేక ఫీజు రాయితీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అన్ని జిల్లాల్లో కూడా సర్కులర్లు జారీ చేశారని నల్గొండలో మాత్రం జర్నలిస్టులపై నిర్లక్ష్యం వహిస్తూ చిన్నచూపు చూస్తున్నారని వారు తెలిపారు. సర్కులర్ జారీ చేయకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్లకు కొమ్ముకాసే విధంగా డిఈవో వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. వెంటనే సర్కులర్ జారీ చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ డివిజన్ ఉపాధ్యక్షులు ఖాజా మొహినుద్దీన్, డివిజన్ కోశాధికారి శ్రీనివాస్ యాదవ్, మండల జర్నలిస్టులు డి. అశోక్, బి వెంకటరమణ, సయీద్ పాషా, భూతరాజు ఆంజనేయులు, ఎండి ఖదీర్, రాకేష్ గౌడ్, చేపూరి కార్తీక్, శేఖర్, కుంభం గిరి గౌడ్, కొర్ర నాగరాజు, భూతరాజు సైదులు, ఎండి లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# హైకోర్టు తీర్పుతో ఉద్యోగుల హక్కులకు మరింత భరోసా: మాచన రఘునందన్

## ○ సహజ న్యాయ సూత్రాలను పాటించాల్సిందే..

## ○ ఏకపక్ష నిర్ణయాలకు తావులేదని స్పష్టం చేసిన తీర్పుపై హర్షం

**నల్లగొండ, జూలై 6 (జనంసాక్షి)**
ఉద్యోగుల సర్వీస్ రూల్స్ అమలు విషయంలో ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆల్ ఇండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాచన రఘునందన్ తెలిపారు. సోమవారం నల్లగొండలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉద్యోగుల పట్ల కొందరు అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని హైకోర్టు స్పష్టం చేయడం ద్వారా ఉద్యోగుల్లో తమ హక్కులు, విధి విధానాలపై మరింత అవగాహన పెరుగుతుందని అన్నారు.కొంతమంది ఉన్నతాధికారులు ఉద్యోగులపై తమ ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల వారి సర్వీస్ రికార్డుపై ప్రతికూల ప్రభావం పడటమే కాకుండా, కార్యాలయాల్లో తోటి ఉద్యోగులు, ఇతర అధికారుల దృష్టిలో కూడా ఉద్యోగి ప్రతిష్ఠ దెబ్బతినే అవకాశం ఉంటుందని రఘునందన్ పేర్కొన్నారు.ఏ ఉద్యోగిపై అయినా క్రమశిక్షణ చర్యలు తీసుకునే ముందు మెమో జారీ చేయడం, అనంతరం షోకాజ్ నోటీసు ఇవ్వడం వంటి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన గుర్తు చేశారు. సహజ న్యాయ సూత్రాలను విస్మరించి అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలు లేదా అహంకారంతో ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు.తమకు అన్యాయం జరిగిందని భావించిన ఉద్యోగులు కోర్టులను ఆశ్రయించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే పరిస్థితి ఏర్పడటానికి కొందరు ఉన్నతాధికారుల మితిమీరిన వ్యవహారశైలే కారణమవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు."అంతా మా ఇష్టమే.. మేం చేసేదే సరైనదనే ధోరణి సరికాదు. అధికారులు, ఉన్నతాధికారులు తమ విచక్షణతో,



చట్టబద్ధమైన విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలి" అని రఘునందన్ సూచించారు. ఉద్యోగులు న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి రాకుండా, సహజ న్యాయ సూత్రాలను ప్రతి అధికారి గౌరవించి అమలు చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా నీరజ

నేరేడుచర్ల (జనంసాక్షి ) ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా పూసం నీరజ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఈమె



ఇప్పటివరకు ఖమ్మం జిల్లా ఇల్లందులో కెమిస్ట్రీ లెక్చరర్ గా,ఎఫ్ఎసి ప్రిన్సిపల్ గా పనిచేస్తూ ఇటీవల పదోన్నతి పొందింది.ఈ మేరకు ఆమె సోమవారం ఇంచార్జి ప్రిన్సిపల్ పి.వెంకటరమణ నుంచి ప్రిన్సిపల్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జిజెఎల్ఎ అధ్యక్షులు,ఇంటర్ విద్య జాక్ చైర్మన్ డాక్టర్ పి.మధుసుదన్ రెడ్డి, రాష్ట్ర ప్రిన్సిపల్స్ సంఘం గౌరవాధ్యక్షులు కేఎస్ రామారావు, ప్రిన్సిపల్ సంఘ నాయకులు శేష బాబు, పి.శంకర్, జిజెఎల్ఎ నాయకులు ఖుర్షీద్ హమ్మద్, ప్రమీల,ఆయా కళాశాలల ప్రిన్సిపల్, పవన్, గీతాబాయి, నాగేశ్వరరావు, విజయలక్ష్మి, ధనమ్మ, నవీన జ్యోతి, జిజెఎల్ఎ జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ మద్దిమడుగు సైదులు,కళాశాల అధ్యాపకులు, అధ్యాపకర సిబ్బంది పాల్గొని ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.



## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డికి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం

**గుర్రంపోడు, జులై 06,(జనంసాక్షి):**
అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన పాశం సుధీర్ రెడ్డికి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్న కుమారుడు సుధీర్ రెడ్డికి ఆయన తండ్రి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కోడలు శ్రీ చందన మయూరి, మనవరాలు శ్రీ సాహితి, ఇయ్యంకుడు రవీందర్ రెడ్డి పాల్గొని విమానాశ్రయం వద్ద ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి అమెరికా నుండి క్షేమంగా తిరిగి రావడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.



## మూటకొండూరులో ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**మోటకొండూరు/జులై 06,(జనంసాక్షి):**
మూటకొండూరు మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో సోమవారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల నాయకులు యేల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చిర రవీందర్, గాజుల బాలరాజు గౌడ్, పల్ల జితేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్గ అశోక్, మండల ఉపాధ్యక్షులు గడ్డం రమేష్, మండల కార్యదర్శి పేరబోయిన నరేష్ పాల్గొన్నారు. వీరితో పాటు బూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్, క్రాంతి కుమార్, గణేష్, బల్ధా నర్సింహులు, వార్డు మెంబర్ ఆల్రెడీ నాగరాజు, పార్టీ నాయకులు శనిగరం ప్రదీప్, భూమండ్ల మురళి, వంశీ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

### ఘనంగా టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

### -జిల్లా కార్యదర్శి ఆర్. దామోదర్

**హుజూర్నగర్, (జనంసాక్షి):**
ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ఆరు డీఏలను వెంటనే విడుదల చేసి, పిఆర్సిని అమలు చేయాలని జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్ నగర్ మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ హెల్త్ కార్డులు వెంటనే అమలు చేయాలని, గురుకుల, మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయులు అందరికీ ఈ హెచ్ ఎస్ వర్తింపచేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, టెట్ పరీక్షలు రద్దు చేయాలని, సిబ్బందికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సరైనది కాదన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ సభ్యులు చిక్కుళ్ళ గోవింద్, మండల అధ్యక్ష , కార్యదర్శులు రామకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, యుటిఎఫ్ కార్యకర్తలు రాజశేఖర్ రెడ్డి, ఇందిరాల జ్యోతి, పూర్ణచందర్రావు, సైదులు, రేపాకుల రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, అజయ్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వాలని కోరుతూ విన్నతి పత్రం అందజేత ..

**కనగల్లు, జులై 6 (జనం సాక్షి)**
జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలు 50 శాతం ఫీజుల రాయితీని కల్పించేందుకు అధికారులు స్పష్టమైన ఉత్తర్వులను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం టి యు డబ్ల్యూ జే (ప్రెస్ క్లబ్) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జర్నలిస్టులు నిరసన తెలియజేశారు అనంతరం డిప్యూటీ తాసిల్దార్ ఎం పార్వతమ్మకు వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే మండల అధ్యక్షులు సుంకిరెడ్డి జగల్ రెడ్డి, ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేపలినరసింహ, జర్నలిస్టులు రాయలక సునీల్ కుమార్, మహేశ్వర రమేష్ కుమార్, తో ర కొప్పుల నాగయ్య, సూరి గల హరీష్ తదితరులు ఉన్నారు.





## ఎన్యుమరేషన్ ఫారాలు వెంటనే సమర్పించాలి

### హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా, జులై 6 జనంసాక్షి:**
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఓటరు బాధ్యతగా వ్యవహరించాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఓటర్లు తమ వివరాలను ఫారంలో పూర్తిగా నింపి సంబంధిత బూత్ స్థాయి అధికారికి వెంటనే అందజేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి వార్డులో ఇంటింటికీ వెళ్లి ఫారాలను సేకరిస్తున్నప్పటికీ, కొందరి ఇళ్లకు తాళాలు వేసి ఉండడం వల్ల ఫారాలు ఇంకా అందలేదని పేర్కొన్నారు. అలాంటి వారు తమకు అందిన ఫారంపై ఉన్న బూత్ స్థాయి అధికారి పేరు, ఫోన్ నంబర్‌ను సంప్రదించి త్వరగా ఫారాన్ని సమర్పించాలని కోరారు. ఫారాల సమర్పణకు మరో పది రోజుల గడువు మాత్రమే మిగిలి ఉందని, నిర్ణీత గడువులోపు ఫారం సమర్పించని వారి ఓటరు నమోదు రద్దయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఓటరు ఈ విషయాన్ని గమనించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని చింతల చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.



## పల్లెల ప్రగతికి యువశక్తే మూలాధారం

**కోదాడ( జనం సాక్షి):**
పల్లెల ప్రగతికి మరియు దేశ ప్రగతికి యువశక్తి మూలాధారమని కోదాడ కె ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి అన్నారు. సోమవారం కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం, మై భారత్ కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ జాతీయవాది, శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా గ్రామాల అభివృద్ధిలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచనపోటీలు నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతి ప్రధానోత్సవ సభ నిర్వహించడం జరిగింది. దేశ నిర్మాణం, అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, సామాజిక మార్పు కోసం సాంకేతికతను ఉపయోగించుకొని గ్రామాభివృద్ధిని చేయాలని, మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడాలని, అక్షరాస్యతపై గ్రామాలలో అవగాహన పెంచి, సామాజిక రుగ్మతలపై పోరాడాలని, యువత నైపుణ్యాలను పెంచుకొని మంచి మార్గంలో పయనించాలని ప్రిన్సిపాల్ అన్నారు. జిల్లా మై భారత్ కేంద్రం నిర్వాహకులు ఎం.కె.నాయక్ పాల్గొని ఆయన మాట్లాడుతూ యువత మై భారత్ పోర్టల్ లో రిజిస్టర్ కావాలని, భారత ప్రభుత్వం యువత కోసం, విద్యార్థుల కోసం నిర్వహించే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని, సమాజ హితువును కోరుకొని సేవా మార్గంలో అందరూ పయనించాలని, స్వయంఉపాధి కార్యకలాపాలను చురుగ్గా చేస్తూ అందరికీ ఆర్థిక పరిపుష్టిని ఇవ్వాలని ఆయన అన్నారు. వికసిత్ భారత్ లో భాగంగా యువత కోసం చైతన్యవంతమైన అనేక కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మేమెంటోస్ ను అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

### జోరుగా టీఎస్ యుటిఎఫ్ పి.ఏ.పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు

**పి.ఏ.పల్లి,జూలై 06(జనంసాక్షి)**
టీఎస్ యుటిఎఫ్ పి.ఏ.పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా నిర్వహించిన సభ్యత్వ క్యాంపెయిన్ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ ఎప్పుడు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏ.చిన వెంకన్న,మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పి.జీవన్ కుమార్,వి.సతీష్, బి.జైపాల్, పి.వెంకటేశ్వర్లు, బి.మంగ,ఎస్.సురేష్, పి.నాగరాజు,ఏ.బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు స్కూల్ ఫీజులలో రాయితీ కల్పించాలని నిరసన ధర్నా.. వినతి పత్రాలు అందజేత

**జనంసాక్షి,మిర్యాలగూడ:**
జర్నలిస్ట్ ల కుటుంబాల పిల్లలకి స్కూల్ ఫీజు లో రాయితీ కల్పించాలని ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కలిమెల నాగయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి ఎండీ. అస్లాం లు అన్నారు. సోమవారం నాడు టీయూడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా కమిటీ పిలుపు మేరకు యూనియన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి ధర్నా చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ డీ ఏఓ శ్రీనివాస శర్మ, మండల విద్యాధికారి ధర్మానాయక్ లకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు పాఠశాలలలో ఫీజు రాయితీ కల్పించాలని,ఫీజు రాయితీ సర్క్యులర్ జారీ చేసేంతవరకు



ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షులు బాలాజీ రావు, ప్రధాన కార్యదర్శి రమేష్, సీనియర్ జర్నలిస్టులో నామిరెడ్డి నరేందర్ రెడ్డి, ఖాజా నాజీముద్దిన్, సుమన్, కిషోర్ జిల్లా ప్రచార కార్యదర్శి కాతోజు నాగ చారి, అస్లాం,బండ వేణుగోపాల్ రెడ్డి, అశోక్, రాచకొండ రమేష్, సునీల్ చౌదరి, కిషోర్, శీను, కాట్రాజ్ అశోక్, నక్క శ్రీను, వెంకన్న, హరీష్ బాబు, తోఫిక్, కట్ట బాబు, షేక్ వసీం, రాయించు నగేష్ . . .తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో సక్రమంగా ఉండేలా చూసుకోవాలి



**చింతపల్లి, జూలై 06(జనంసాక్షి)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద 38, 39, 40 బూత్‌లకు సంబంధించిన బీఎల్‌ఏలు అందుబాటులో ఉన్నారు. సంబంధిత బూత్‌ల ఓటర్లు అవసరమైన పత్రాలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు వెంట తీసుకువచ్చి తమ వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో సక్రమంగా ఉండేలా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ, అంజలి, మేఘమాల, ఎర్ర కిరణ్, చీమల వెంకటేష్, శ్రీను, తదితరులు ఉన్నారు..

## ఘనంగా మహాత్మా గాంధీ విగ్రహ వార్షికోత్సవం



**చింతపల్లి, జూలై 06 (జనంసాక్షి)** చింతపల్లిమండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆదివారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, సామాజిక ప్రముఖులు కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలు నేటి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను యువత ఆచరణలో పెట్టాలని, సమాజంలో శాంతి, సామరస్యం, మానవతా విలువలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వ్యాపారులు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా పెండెం లక్ష్మీనారాయణ



**రామన్నపేట, జూలై 6 (జనంసాక్షి):** తెలంగాణా చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన పెండెం లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. సోమవారం దండుమల్కాపూర్ శ్రీ అందోల్ మైసమ్మ తల్లి దేవస్థానం పరిధిలో జరిగిన రాష్ట్రకమిటీ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ సమక్షంలో కమిటీని ఎంపిక చేశారు. అనంతరం లక్ష్మీనారాయణకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు రాజశేఖర్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు బూరుగు వెంకటేశం, కోశాధికారి జెల్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఏక్ పెడ్ మా కే నామ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణ, హరితహారం విస్తరణ, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో మొక్కను నాటడం) 2026 జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతాభావం పెరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో కనీసం 10 పండ్ల మొక్కలు, ఇతర మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ జాతీయ స్థాయి పర్యావరణ పోటీని తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, పరిశోధకులు, సాధారణ పౌరులు మొక్కలు నాటడం, సీడ్ బాల్స్ తయారీ, పర్యావరణ అవగాహన కార్యక్రమాలలో పాల్గొని తమ ఫోటోలను అప్‌లోడ్ చేయడం ద్వారా పోటీలో పాల్గొనవచ్చని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కల నాటడం చేపట్టి హరిత సూర్యాపేట నిర్మాణానికి అందరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఈ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను విద్యార్థుల దైనందిన జీవితంలో భాగంగా మార్చేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి విద్యాసంస్థ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం గురించి మరింత సమాచారానికి ఎన్జీసీ జిల్లా కోఆర్డినేటర్ లామ్ దేవరాజు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డిఆర్‌ఓ ప్రేమ్ రాజ్, జడ్పి సిఇఓ శిరీష, హౌసింగ్ పిడి సిద్ధార్థ్, డిపిఓ యాదగిరి, సిపిఓ కిషన్, డిఎఓ శ్రీధర్ రెడ్డి, డిఎఫ్ఓ దామోదర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి అండగా ‘స్వామి వివేకానంద ఫౌండేషన్’

### కాటేపల్లిలో ఆర్థిక సాయం అందజేత

**మోటకొండూరు/జులై 6 (జనం సాక్షి):** ఇటీవల ఆకస్మికంగా మరణించిన కాటేపల్లి గ్రామానికి చెందిన యువకుడు గంధమల్ల పాండు కుటుంబానికి ‘స్వామి వివేకానంద ఫౌండేషన్’ బాసటగా నిలిచింది. కష్టకాలంలో ఉన్న ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తూ ఫౌండేషన్ సభ్యులు సోమవారం రూ. 14,000 నగదు ఆర్థిక సహాయంతో పాటు, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువకుడు చిన్న వయసులోనే మనందరినీ విడిచి వెళ్లడం అత్యంత బాధాకరమన్నారు. ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ఆ కుటుంబానికి ప్రసాదించాలని కోరుకున్నారు. స్వామి వివేకానంద ఫౌండేషన్ తరపున ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో స్వామి వివేకానంద ఫౌండేషన్ చైర్మన్ వల్లాల మహేష్ యాదవ్, సభ్యులు భూరెడ్డి జనమేజయ రెడ్డి, పచ్చిమట్ల హరికృష్ణ, దాసం నాగరాజు, వల్లాల నరేష్ యాదవ్, బండ రాజు, గంధమల్ల శ్రీనివాస్, సాయి కిరణ్ తదితరులతో పాటు మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు అభినయశ్రీ ఎంపిక




**రామన్నపేట, జులై 6 (జనంసాక్షి)** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన గూని అభినయశ్రీ జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని జి ఎం సి బాలయోగి అథ్లెటిక్స్ స్టేడియంలో జరిగిన జూనియర్ నేషనల్ రగ్బీ 7s ఛాంపియన్ షిప్ 2026 కు తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయస్థాయికి ఎంపికైన సందర్భంగా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు మందూరి ప్రభాకర్ రావు, జనరల్ సెక్రటరీ అంబటి రేణుక, వెల్లంకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తంగెళ్ల సురేందర్ రెడ్డి తదితరులు అభినందించి, జాతీయస్థాయి లోనూ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## ఉమ్మడి పి.ఏ.పల్లి మండల విద్యుత్ అధికారిగా ధనరాజ్ కుమార్ నియామకం

**పి.ఏ.పల్లి,జూలై 06(జనంసాక్షి):** ఉమ్మడి పి.ఏ.పల్లి మండలం విద్యుత్ అధికారిగా ధనరాజ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. డి.ఈ బాల్య సమక్షంలో అపాయింట్మెంట్ కాపీని అందుకున్నారు. ధనరాజ్ కుమార్ గతంలో హాలియాలో విద్యుత్ అధికారిగా విధులను నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి సిబ్బందితో కలిసి కృషి చేస్తానని ఆయన అన్నారు.



## ఎల్ ఓసీ చెక్కు చెక్కు అందజేసిన ఎమ్మెల్సీ

### - అనారోగ్య బాధితుడికి రూ.2.20 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు



**హాలియా, జులై 6 జనం సాక్షి:** నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ఐదో వార్డుకు చెందిన షేక్ షరీఫ్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2.20 లక్షల సహాయాన్ని మంజూరు చేశారు. ఈ సహాయానికి సంబంధించిన చెక్కును నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యుడు ఎం.సి. కోటిరెడ్డి బాధితుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పేదల వైద్య అవసరాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ నకిరేకంటి రమణమ్మ, సైదులు, మాజీ ఫ్లోర్ లీడర్ రమేష్, మాజీ మున్సిపల్ ఉపాధ్యక్షుడు ఆదాసు విక్రమ్, మహ్మద్ మక్సుద్, మేరావత్ ముని, చంద్రమౌళి, కోడా విజయ్, బత్తుల శేఖర్ బాబు, మహ్మద్ ఘనీ, మందా శాంత, కోట్ల సైదులు, ముడావత్ లక్ష్మణ్ నాయక్, రఫీ, శేఖరాచారి, ఆస్గర్, నజీర్, శివ, బంటు పవన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్యాలయంలో అధికారులసిబ్బందుల రూటే సపరేట్

- ❍మా కార్యాలయం మా ఇష్టరాజ్యం కు వచ్చేవారు మేము వచ్చిన సమయానికే వస్తాము?
- ❍ఉపాధి హామీ పథకంలో సమయపాలన పాటించని ఉద్యోగులు
- ❍ గైహాజరై రిజిస్టర్ లో మరుసటి రోజు సంతకాలు పెడుతున్న ఉద్యోగులు







**కామేపల్లి,జులై 6 (జనంసాక్షి):**
మా రూటే సపరేట్... ఎవరు ఏమనుకుంటే మాకేంటి... మాకు నచ్చినపుడు విధులకు హాజరవుతాం... తమ కార్యాలయానికి పనిపై వచ్చేవారు మేము వచ్చేదాకా ఉండాల్సిందే... మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు...ఈ కార్యాలయం కు కర్త కర్మ క్రియ అన్ని మేమే... ఇలా ఉంది వీరి వ్యవహారం...ఇది కామేపల్లి లోని ఉపాధి హామీ పథకం మండల కార్యాలయం కు రావలసిన ఉద్యోగుల పనితీరు సోమవారం అయి ఉండగా కూడా ఉదయం 11 గంటల 20 నిమిషాలకు ఈ కార్యాలయంలో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్లు ఇతర సిబ్బంది అడ్రస్ కూడా లేరు.మండల కేంద్రంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కళ్యాణ లక్ష్మి,సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీకి వస్తున్న ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఉద్యోగులు సమయానికి రావాలనే ఆలోచన కూడా లేదు.ఇక్కడ ఏపీఓ గా పనిచేస్తున్న శ్రీరాణి భర్త ఇటీవల చనిపోవడంతో ఆమె సెలవుల్లో ఉండటంతో ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా విధులకు నిర్లక్ష్యంగా హాజరవుతున్నారు. ఈ కార్యాలయానికి ఎప్పుడో ఉదయం పని మీద వచ్చిన వారు కళ్ళు కాయలు కాసేలా వీరి కోసం ఎదురుచూస్తూ కనిపించారు. 11 30 నిమిషాలకు ఈ కార్యాలయం లో పనిచేసే ఒక ఉద్యోగి మాత్రం ఆఫీస్ కి వచ్చారు.దీనిపై ఇంచార్జ్ ఎంపీడీవో వి వి ఎస్ శాస్త్రి ని వివరణ కోరగా తనకు విషయం దృష్టికి రాలేదని పరిశీలించి చర్యలు తీసుకుంటామని అన్నారు. అదే విధంగా టెక్నికల్ అసిస్టెంట్ టిఏలు ఫీల్డ్ అసిస్టెంట్ ఎవరు సరిగా పనిచేయట్లేదని కంప్యూటర్ ఆపరేటర్ దగ్గరకు పని కోసం వచ్చిన వారికి ఎటువంటి సమాధానం చెప్ప కుండా అతని ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తు న్నారని ప్రజలు తమ పేర్ల కోసం నమోదు చేయడానికి వచ్చిన వారికి పై దూర్చుగా ఎవరిస్తున్నారని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపించారు ఇంకపై జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ ఉద్యోగులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారు ఇకపై వేచి చూడాల్సిందే



## పోలీసు పోస్టుల సంఖ్య పెంచాలి : ఆర్డీవోకు బీఆర్ఎస్వీ వినతి

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపినప్పటికీ, కేటాయించిన పోస్టుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నాయని ఈ పోస్టులను కనీసం 20 వేలకు పెంచాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జనిగ సందీప్ డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలో ఆర్డీవో శ్రీనివాసులు కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనిగ సందీప్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షే నీళ్లు, నిధులు, నియామకాలు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా నిరుద్యోగులను విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, ప్రభుత్వం అతి తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల ఆయన మండిపడ్డారు. సోషల్ మీడియాలో ప్రచారమవుతున్నట్లుగా 5 వేల నుంచి 7 వేల పోస్టులతో భర్తీ ప్రక్రియ చేపడితే నిరుద్యోగులకు ఏమాత్రం ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. టీజీఎల్‌పీఆర్‌బీ ద్వారా కచ్చితంగా 20 వేల కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు కొండ సాయి చరణ్, నరసింహ, వినయ్, వెంకటేశ్వర్లు, వెంకన్న, మహేష్, పవన్, ప్రవీణ్, నవీన్, గోపి, నరేష్, సురేష్, రమేష్, మహేష్, సత్యనారాయణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

**రామన్నపేట, జూలై 6 (జనంసాక్షి):**



భారత మాజీ ఉప ప్రధాని, దళితుల మహానేత డా. బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో రహదారి బంగ్లా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహమ్మద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ డా. బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి, సమాజంలోని అణగారిన వర్గాలకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, బండ అంజిరెడ్డి, బొడ్డు శంకరయ్య, మహమ్మద్ అక్రమ్, మహమ్మద్ రిజ్వాన్, కేశవదాసు, ఉదయ్, మహమ్మద్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పశు వైద్యశాలలో ఉచిత యాంటీ రేబీస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం

**హుజూర్‌నగర్, (జనంసాక్షి):**
పట్టణ ప్రభుత్వ పశు వైద్యశాలలో నిర్వహించిన ఉచిత యాంటీ రేబీస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ లు ప్రారంభించారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేబీస్ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని, ప్రతి ఒక్కరూ తమ పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా యాంటీ రేబీస్ టీకాలు వేయించాలని సూచించారు. రేబీస్ వ్యాధి నివారణకు ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ఈ ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ రెండో వార్డ్ కౌన్సిలర్ కోడి జ్యోతి ఉపేందర్ యాదవ్, పశువైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

### ఎమ్మెల్యే మందుల సామేల్

**నూతనకల్ జూలై 6 (జనంసాక్షి)**
నూతనకల్ మండలానికి చెందిన 15 మంది లబ్ధి దారులకు గాను రు.531500-/ అయిదు లక్షల ముప్పైకొక్కొ వేయి అయిదు వందల రుపాయల చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో సోమవారం లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఆనారోగ్యం బారినపడి వైద్యం కోసం నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం అన్నారు.ఈ కార్యక్రమంలో నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ-సుధాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు గోరుగంటి రామకిషన్ రావు,భూ రెడ్డి సంజీవరెడ్డి, చూరకంటి చంద్రారెడ్డి,జటంగి గణేష్ యాదవ్,బంటు బద్రి నియోజకవర్గ సేవదళ్ అధ్యక్షులు,పాల్వాయి నాగరాజు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ టిక్యతండ సర్పంచ్ సుధాకర్ సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్ యువజన కాంగ్రెస్ నాయకులు,బొల్లేపల్లి సాయి గౌడ్,భాను తదితరులు పాల్గొన్నారు.



## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

### వన మహోత్సవంలో భాగంగా మొక్కను నాటుతున్న ఎంపీడీవో

**నూతనకల్ జూలై6(జనంసాక్షి)**
మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో సునీత మొక్కలు నాటుతున్నారు ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,రోడ్లకు ఇరువైపులా, పాఠశాల కాంప్లెక్స్ లలో అధికంగా మొక్కలు నాటాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదుదుల లింగరాజు యాదవ్ ఏపీవో శ్రీరాములు పంచాయతీ కార్యదర్శి గడ్డమీద శ్రీనాథ్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని 14వ వార్డులో ఓటరు నమోదు కార్యక్రమం



హుజూర్‌నగర్, (జనంసాక్షి) :
పట్టణంలోని 14వ వార్డు, 231 పోలింగ్ బూత్ పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించామని కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ, 14వ వార్డు కాంటెస్ట్ కౌన్సిలర్ కోలపూడి జ్యోతి యోహాన్, బీఆర్ఎస్ బీఎల్ఏ శిగ సత్యనారాయణ, బీఎల్ఓ ఇట్టి మల్ల రేణుక లు అన్నారు. సోమవారం ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అలాగే ఓటరు జాబితాలో ఉన్న పొరపాట్లను సరిచేసుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పెద్దారపు రామకృష్ణ, దుగ్గి సైదులు, మామిడి అశోక్, మామిడి ఇశ్రాయేలు, మామిడి సామెల్, పెన్డ్రా రాంబాబు, వెంద్ర బిక్షం, సుశీల, సంతోషమ్మ, మైసమ్మ, పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందించటమే కాంగ్రెస్ ప్రభుత్వ ఆదర్శంగా ఉంటుంది

- పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రజలకు తోడుపాటు సీఎం సహాయనిధి
- ఇల్లందు నియోజకవర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య



**కామేపల్లి,జులై 6 (జనంసాక్షి):** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఆదర్శంగా నిలుస్తుందని. ఇల్లందు నియోజవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు. సోమవారం కామేపల్లి రైతు వేదికలో జరిగిన సభలో కళ్యాణ లక్ష్మి,సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. వ్యవసాయ రైతులకు అధిక సాంద్రత పత్తి విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ పేద బడుగు బలహీన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధి ద్వారా అవసరమైన వైద్య ఖర్చుకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని వెల్లడించారు.రాష్ట్ర ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను సకాలంలో అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైన వాటిని అధిగమించి ముందు వేస్తూ సాగుతుందని వివరించారు. గత పాలకులు రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేశారని.వనరులను ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. అలాంటి వారికి ప్రజల గురించి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత కూడా లేదని అన్నారు. అలాంటి రాష్ట్రాన్ని తిరిగి పునర్ నిర్మిస్తున్నామని తెలిపారు.రానున్న కాలంలో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వెల్లడించారు. "' అనంతరం రామకృష్ణాపురంలో పలు పార్టీల నుండి 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి.వారికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేర్యామని ఎమ్మెల్యే కనకయ్య చేస్తున్న పాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షణీయమై చేర్యామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, తహసిల్దార్ కె వి శ్రీనివాసరావు, ఎంపీడీవో వివిఎస్ శాస్త్రి,ఎస్సై శ్రీకాంత్,మండల వ్యవసాయ అధికారి తారా దేవి, కామేపల్లి,కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హనుమంతరావు, గ్రబ్రు నాయక్ ఎస్.కె పతే మహమ్మద్ ఏపూరి మహేందర్, సరిరం. బొడ్డు లక్ష్మీనారాయణ. బానోతు లాల.చల్ల మల్లయ్య.తోటకూరి శివయ్య. పలువురు అధికారులు,రెవిన్యూ ఇన్స్పెక్టర్ విజయభాస్కర్. మాజీ ఎంపీపీలు,సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎం.ఆర్.పి.ఎస్-ఎం.ఎస్.పి ఆధ్వర్యంలో బాబు జాగ్జీవన్ రామ్ వర్ధంతి

**నేరేడుచర్ల, జులై 06(జనంసాక్షి):** మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, ఎం.ఎస్.పి ఆధ్వర్యంలో భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తర్వాత బడుగు బలహీన వర్గాలను నిమ్న వర్గాలకు, అణగారిన వర్గాలకు అండగా నిలిచి భారత దేశంలోనే దళిత మాజీ ప్రధానిగా మంచి పేరు సంపాదించిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేరేడుచర్ల మండల అధ్యక్షులు యడవల్లి అరుణ్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు ఎడవల్లి చంద్రయ్య మాదిగ, బి ఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు ఇంజమూరి, పున్నయ్య, మాదిగ ఎక్స్ సర్పంచ్ పల్లెపంగ.నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు మందకాంతయ్య, రాములు, గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్, సతీష్, రామకృష్ణ, ఇమ్మానియేల్, జానయ్య పాల్గొన్నారు.

# ప్రజలకు అందని వైద్య సేవలు..

- మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఎం డిమాండ్.,



**బూర్గంపహాడ్ జూలై 06 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందడం లేదని, ఏజెన్సీ ప్రాంతంలో వెంటనే మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం బృందం బూర్గంపాడు 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి, రోగులు, వైద్య సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకుంది. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలోనే సేవలు అందిస్తోందని, శాశ్వత వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. నూతన ఆసుపత్రి భవనాన్ని వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఎక్స్రే, స్కానింగ్ వంటి ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించాలని, వరదల సమయంలో రక్షణ కోసం ప్రహరీ గోడ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల ప్రజలకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు.

## ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి 125వ జయంతి ఉత్సవాలు

- దేశ సమగ్రత, జాతీయ ఐక్యత, దేశభక్తికి ప్రత్యేకంగా నిలిచిన మహనీయుడు
- బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జనంసాక్షి** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలను బిజెపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశ సమగ్రత, జాతీయ ఐక్యత, దేశభక్తికి ప్రతిగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆయన ఆశయాలను సిద్ధాంతాలను ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త నిబద్ధతతో పని చేసినప్పుడే భారతదేశ విశ్వ గురువుగా మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా 140 కోట్ల భారతీయుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నారని వివరించారు.దేశ ఐక్యత, దేశ సమగ్రత, దేశభక్తి కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయడం ద్వారానే డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ కి అర్పించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా బోడాయికుంట రోడ్డు

- అర్ధాంతరంగా మధ్యలోనే రోడ్డు పనులను ఆపేసిన కాంట్రాక్టర్
- బోడయికుంట అడవిరామారం రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి



**ఆళ్లపల్లి జూన్ 6( జనంసాక్షి ) ;** మండల పరిధిలోని బోడాయికుంట నుండి అడవిరామవరం రోడ్డు బుదదమయమై వాహనాలు వెళ్లాలంటే ప్రమాదాలకు పొంచి ఉన్నది.ఈ సందర్భంగా బోడాయికుంట,అడవి రామవరం రెండు గ్రామాల ప్రజలు అవస్థలు అన్ని ఇన్ని కావు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులను అప్పివేసి రెండు గ్రామాల ప్రజలకు ఇబ్బంది చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రోడ్డుమీద వాహనాలపై వెళ్లాలంటే ప్రజలు బిక్కుబిక్కుమంటూ భయంతో వెళ్లలేని పరిస్థితి ఉందని మా గోడు ఎవరికి వినిపించేది మా సమస్యలు ఎవరికి చెప్పేది ఇప్పుడైనా అధికారులు ప్రభుత్వ ప్రతినిధులు కండ్లు తెరిచి మా రెండు గ్రామాల ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు

## గిరిజనుల భూ సమస్యలు పరిష్కరించాలి: భారతీయ గోర్ బంజారా సంఘం



**చంద్రుగొండ, జూలై 6 (జనం సాక్షి):** ఏజెన్సీ ప్రాంతాల్లో షెడ్యూల్డ్ తెగల సాదా బైనమా భూముల సమస్యను భూ భారతి ద్వారా పరిష్కరించి పట్టాలు ఇవ్వాలని భారతీయ గోర్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు బోడ రవి నాయక్ డిమాండ్ చేశారు. ధరణి కారణంగా గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, మాన్యువల్ విధానంలో రుణాల సదుపాయం, రూ.2 లక్షల రుణమాఫీ, ఐటీడీఏ ద్వారా ఎస్టీల పోస్టుల భర్తీ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వ భరోసా

## ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 6 (జనంసాక్షి)** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా భరోసాగా నిలుస్తోందని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనియాడారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులను సోమవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, తదితరులు హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 300 మంది లబ్ధిదారులకు రూ. 88,78,600 మేరకు లబ్ధి చేకూరింది. ఈ



సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి విశేష కృషి జరుగుతోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఎంతో శ్రద్ధ చూపి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో.. ప్రజలకు ఆరోగ్య లబ్ధి చేకూరేలాగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

**లబ్ధిదారులకు భోజన సదుపాయం**

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పొందేందుకు వచ్చిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సదుపాయాన్ని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కల్పించారు. ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డేబోయిన నర్సింహారావు, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, సత్యనారాయణ రెడ్డి, నాయకులు కోసూరి శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, ఓబీసీ రాష్ట్ర నేత హారికా నాయుడు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కొర్లపాటి అన్నపూర్ణ, శ్రీ కళా రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ అనుబంధ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- భద్రాచలం లో రూ.1.20 కోట్లతో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభం**

**- ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు**



**భద్రాచలం జూలై 06 (జనంసాక్షి)** భద్రాచలం పట్టణ ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు రూ. 1.20 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 15 నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సోమవారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ, మెడికల్ కాలనీ, ఐటిడిఏ రోడ్, సెంట్ పాల్స్ స్కూల్ సమీపం, వెంకటేశ్వర కాలనీ, రాజుపేట కాలనీల్లో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు ఈ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడడంతో పాటు వినియోగదారులకు ఉపశమనం కలగనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను బలోపేతం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, పెద్దినేని శ్రీనివాస్, దారపునేని రాంబాబు, కొప్పుల శ్రీను, యూత్ నాయకుడు గాడి విజయ్, మహిళా నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో తిరిగి విధుల్లో చేరిన సర్జన్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ

## - వారంలో మూడు రోజులు సేవలు.. రోగులకు ఊరట



**భద్రాచలం జూలై 06 (జనంసాక్షి)**

భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో సీనియర్ జనరల్ సర్జన్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ తిరిగి విధుల్లో చేరారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల నేపథ్యంలో భద్రాచలం ఆస్పత్రిలో జనరల్ సర్జన్ లేకపోవడంతో శస్త్రచికిత్సల కోసం వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం మణుగూరు ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రామకృష్ణను డిప్యుటేషన్‌పై వారంలో మూడు రోజులు (సోమవారం, మంగళవారం, బుధవారం) భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో సేవలందించేందుకు నియమించారు. భద్రాచలం ప్రాంతానికి చెందిన డాక్టర్ ముదిగొండ రామకృష్ణ గత 12 సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ముఖ్యంగా ఆదివాసీలు, పేదలు, బడుగు బలహీన వర్గాల రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆయన తనదైన ముద్ర వేశారు. డాక్టర్ రామకృష్ణ తిరిగి భద్రాచలం ఆస్పత్రిలో విధులు చేపట్టడంతో శస్త్రచికిత్సల కోసం వచ్చే రోగులకు ఊరట లభించనుంది. ఆయన సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలు, రోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భూ, రెవిన్యూ సమస్యలు అధికారులు వెంటనే పరిష్కరించాలి

## - సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట



**భద్రాచలం జూలై 06 (జనంసాక్షి)**

వివిధ సమస్యల గురించి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న ప్రజలకు సంబంధిత అధికారులు వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ అధికారుల సమక్షంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపారు. దరఖాస్తుదారులు కోరిన విధంగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలతో పాటు రెవెన్యూ కు సంబంధించిన సమస్యలు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు నిరుద్యోగులకు సంబంధించిన వినతి పత్రాలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖాధికారులు వ్యక్తిగత పర్యవేక్షణ చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ భగవాన్ రెడ్డి, భద్రాచలం తహసీల్దారు తోట రవికుమార్, ఆర్ అండ్ బి డి ఈ సతీష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్

**ఖమ్మం, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వెంటనే రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేయడంతో పాటు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే రెండు జతల యూనిఫాంలు అందిస్తామని హామీ ఇచ్చినా, నేటి వరకు ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. పాఠశాలలు ప్రారంభమై రోజులు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పూర్తిస్థాయిలో అందకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభమైన తర్వాత కూడా అవసరమైన విద్యా సామగ్రి అందించకపోతే విద్యార్థులు ఎలా చదువుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులతో పాటు ఎంఈఓ పోస్టులను కూడా వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో రోజురోజుకూ సమస్యలు పెరుగుతున్నప్పటికీ వాటిని పర్యవేక్షించే అధికారులు లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఇప్పటికీ పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యార్థుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి వెళ్లడం లేదని విమర్శించారు. ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు విద్యార్థుల సమస్యలను పక్కనపెట్టి వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలకే పరిమితమవుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర, ఇస్కాన్ వంటి సంస్థలకు అప్పగించడం వల్ల అనేక ప్రాంతాల్లో నాణ్యతలేని భోజనం అందుతోందని, దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో మాదిరిగానే మహిళా సంఘాల ద్వారానే మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి కార్యాలయాలను ముట్టడిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వంకాయల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు బెజవాడ సాయి, ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు త్రినాథ్, జిల్లా కమిటీ సభ్యులు సుశాంత్, బాలాజీ, జిల్లా నాయకులు వీరేందర్, లోకేష్, శ్యామ్, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఫైలేరియా పరీక్షలు చేయించుకోవాలి

## వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్

**ఎర్రుపాలెం, జులై 06 (జనంసాక్షి):**

ఫైలేరియా పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ సూచించారు. ఫైలేరియా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో గ్రామంలో పరీక్షలు నిర్వహించడం జరిగింది. మండలంలో సోమవారం నుంచి ఈ నెల 14 వ తేదీ వరకు ట్రాన్స్ మిషన్ అసెస్ మెంట్ సర్వే(టీ??? ఏఎస్) నిర్వహిస్తున్నట్లు, జిల్లా అధికారులు గుర్తించిన ఎర్రుపాలెం, బనిగండ్లపాడు, జమలాపురం గ్రామాలలో సర్వే ఉంటుందని, ఈ 3 గ్రామాలలో గుర్తించిన గృహాలలో 20 ఏళ్లు నిండిన వారికి పరీక్షలు చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో 105మందిని పరీక్షించి ఎవరికైనా ఫైలేరియా నిర్ధారణ అయితే చికిత్స అందిస్తామని, అంతేకాక ఇళ్ల చుట్టు ప్రక్కల దోమల నియంత్రణ చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కాంతమ్మ, హెచ్ ఈ ఓ భాస్కరరావు, ల్యాబ్ టెక్నీషియన్ నస్రత్, హెల్త్ అసిస్టెంట్లు. శాయిరెడ్డి, సుధాకర్, గాంధీరెడ్డి, వెంకటేశ్వరెడ్డి ఆశా కార్యకర్తలు సుధ, ధనలక్ష్మి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ప్రతి వినతికి నిర్దేశిత గడువులో పరిష్కారం చూపాలి:కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం జనంసాక్షి**
ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐ డి ఓ సి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతితో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, మౌలిక వసతులు, సామాజిక భద్రత, ఇతర శాఖలకు సంబంధించిన వివిధ సమస్యలను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పంపిస్తూ, నిర్దేశిత కాలవ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించారు. తక్షణ పరిష్కారం సాధ్యమైన సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, మిగిలిన వినతులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేసే విశ్వసనీయ వేదిక అని అన్నారు . ప్రజల వినతులను కేవలం నమోదు చేయడం కాకుండా, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించి ఫలితాలు కనిపించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని తెలిపారు.ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి ఏమాత్రం తావు లేకుండా ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ప్రజలు తమ వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.



**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని వినతులు**
సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామానికి చెందిన సంఘం నాగేశ్వరరావు, తన తండ్రి మరణించడంతో ఆయన పేరుపై ఉన్న పట్టా భూమిని వారసత్వ హక్కు ప్రకారం తన పేరుకు మార్చాలని చేసిన వినతిని జిల్లా కలెక్టర్ పరిశీలించి, తదుపరి చర్యల కోసం సంబంధిత సెక్షన్ సూపరింటెండెంట్‌కు ఎండార్స్ చేశారు.టేకులపల్లి మండలం రాజు తండా గ్రామానికి చెందిన అజ్మీర రవి, కొత్తగూడెం?ఇల్లందు జాతీయ రహదారి విస్తరణలో తన ప్రహరీ గోడతో పాటు మూడు గదుల ఇల్లు కోల్పోతున్నందున తగిన నష్టపరిహారం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి, అవసరమైన చర్యల కోసం టేకులపల్లి తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు.ఇల్లందు మండలం ఇందిరానగర్‌కు చెందిన పోతరాజు రమేష్, గత నాలుగు సంవత్సరాలుగా తీవ్రమైన శారీరక, మానసిక వైకల్యంతో బాధపడుతూ, 50 శాతం వైకల్యం ఉన్నందున కుటుంబానికి ఆర్థిక ఆధారం లేక చికిత్స భారంగా మారిందని పేర్కొంటూ వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును జిల్లా కలెక్టర్ పరిశీలించి, తదుపరి చర్యల కోసం సంబంధిత అధికారికి ఎండార్స్ చేశారు.
బూర్గంపహాడ్ మండలం ఎదుళ్ల చెరువు గ్రామానికి చెందిన దుర్గాల వెంకటేశ్వర్లు, తాను 2000 సంవత్సరం నుంచి సాగు చేస్తున్న 1 ఎకరం 50 సెంట్ల పోడు భూమిలో సాటిలైట్ పాయింట్ మంజూరైందనే కారణంతో అధికారులు సాగు చేయకుండా అడ్డుకుంటున్నారని, ఆ భూమికి సంబంధించి సర్వే కూడా పూర్తయిందని పేర్కొంటూ వ్యవసాయం కొనసాగించేందుకు అనుమతి కల్పించాలని చేసిన వినతిని జిల్లా కలెక్టర్ పరిశీలించి, తగు చర్యల కోసం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## నిషేధిత బీటీ-3 పత్తి నాటితే కఠిన చర్యలు

### మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి హెచ్చరిక

**తిరుమలయపాలెం జూలై 6 (జనంసాక్షి)**
ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత బీటీ-3 పత్తి విత్తనాలను సాగు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తిరుమలాయపాలెం మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామ రెడ్డి రైతులను హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని టెట్టెలపాడు, దమ్మాయిగూడెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల సర్పంచుల సమక్షంలో పత్తి సాగు చేసిన రైతులను కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా బీటీ-3 పత్తి సాగు వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరించారు. దీనిపై స్పందించిన స్థానిక రైతులు.. తాము మొదట బీటీ-3 పత్తి వేయాలని భావించినప్పటికీ, వ్యవసాయ శాఖ ముందుగానే ఇచ్చిన సూచనలు, అవగాహన వల్ల ఆ ఆలోచనను విరమించుకున్నట్లు ఏఓకు తెలిపారు. అధికారుల మాటలు విని నిషేధిత విత్తనాలకు దూరంగా ఉన్నందుకు రైతులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**రేపటిలోగా 100% సబ్సిడీతో పత్తి విత్తనాలు!**

ఇప్పటివరకు వివిధ కారణాల వల్ల పత్తి సాగు చేయలేకపోయిన రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని ఏఓ సూచించారు. అలాంటి వారు హెచ్‌డీపీఎస్ విధానంలో పత్తి సాగు చేసుకునేందుకు వ్యవసాయ శాఖ ద్వారా 100 శాతం సబ్సిడీతో విత్తనాలను అందిస్తున్నట్లు ప్రకటించారు. అర్హులైన రైతులు రేపటి (మంగళవారం) లోపల ఈ సబ్సిడీ విత్తనాలను పొంది, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిర్ర నర్సమ్మ ఏఈఓ రైతులు తదితరులు పాల్గొన్నారు

**నకిలీలపై నిఘా ఉంచండి..**

గ్రామాల్లో తిరుగుతూ ఎవరైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు లేదా నకిలీ ఎరువులు విక్రయిస్తూ గుర్తిస్తే వెంటనే వ్యవసాయ అధికారులకు లేదా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని రైతులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వంచే నిషేధించబడిన ఏ రకమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు వాడినా ఉపేక్షించేది లేదని, విక్రయదారులతో పాటు వాడే వారిపై కూడా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు ఆసియా, ప్రదీప్‌లతో పాటు స్థానిక సర్పంచులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## పీఆర్సీ నివేదిక తెప్పించుకుని వెంటనే అమలు చేయాలి

**ఇహెచ్ఎస్ నిబంధనలు రూపొందించి వెంటనే అమలు చేయాలి..**

**టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి.నాగేశ్వరరావు డిమాండ్..**

**తిరుమలాయపాలెం జూలై 6 (జనంసాక్షి)**
ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండవ పిఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని, 2023 జులై నుండి అమలు కావాల్సిన నూతన పీఆర్సీ 36 నెలల కాలం పూర్తి అయినందున ప్రభుత్వం వెంటనే నివేదికను తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. హెల్త్ కార్డుల విధివిధానాలు రూపొందించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో సంఘ సభ్యత్వ క్యాంపైన్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల, రిటైరైన



ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ఉపాధ్యాయుల డిఎ బకాయిలు విడుదల చేయాలని, బకాయి ఉన్న ఆరు వాయిదాల డిఎ లను ప్రకటించాలని, ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని కోరారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, 2003 డిఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలని, కెజిబివి, సమగ్ర శిక్షా ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని,సమ్మె కాలపు వేతనం మంజూరు చేయాలని కోరారు. విద్యాహక్కు చట్టాన్ని సవరించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని, బోధించే సబ్జెక్టులలో టెట్ పరీక్షలు నిర్వహించాలని, సర్వీస్ వెయిటేజ్ ఇవ్వాలని కోరారు. ఈ క్యాంపైన్ లో జిల్లా , మండల నాయకులు సుధాకర్, కేశ్యా, రవిబాబు, శంకర్ రావు, శ్రీనివాసరావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్లు ఆందోళనకు సిద్ధం

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 6 (జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు వజ్జా శ్రీనివాసరావు మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏం సుబ్బయ్య తాళ్లూరి వేణు పెన్షనర్లకు పిలుపు. రాష్ట్ర ప్రభుత్వం జేఏసీతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం జులై 15 నాటికి ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని లేనిచో ఖమ్మం జిల్లా నుండి పెన్షనర్లు ఆందోళనకు సిద్ధం గా ఉన్నారని వారన్నారు. పి ఆర్ సి ప్రయోజనాలు ఇవ్వకుండా డిఎలు ప్రకటించకుండా హెల్త్ స్కీమ్ ఉత్తర్వులు విడుదల చేయకుండానే ఉద్యోగ పెన్షనర్ల వేతనాల నుండి కొంత మొత్తాన్ని మినహాయించటం దేశ చరిత్రలో ఎక్కడా లేదని వారన్నారు. ఒకవైపు పెన్షనర్లు ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్న ప్రభుత్వం తమ పని తాము చేసుకుంటూ ప్రకటనలతో కాలయాపన చేయడాన్ని వారు తీవ్రంగా నిరసించారు. 2024 తర్వాత ఉద్యోగ విరమణ చేసిన వేలాదిమంది పెన్షనర్లకు నేటి వరకు పూర్తి ప్రయోజనాలు చెల్లించలేదని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా అమలు చేసే పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం లేకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ పెన్షనర్ల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతినెలా ఇచ్చే 2000 కోట్లు సరిపోవటం లేదని ప్రతినెల వందలాదిమంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారని వారందరి ప్రయోజనాలు పూర్తిగా చెల్లించబడాలంటే నెలకు కనీసం 500 కోట్లు విడుదల చేస్తేనే కొంతకాలం వరకు పూర్తి చెల్లింపులు జరుగుతాయని వాస్తవ స్థితిని రాష్ట్ర ప్రభుత్వం గమనించి పెన్షనర్ల ఆందోళనకు ముందే బకాయిలు విడుదల చేసి పి ఆర్ సి ని ప్రకటించి హెల్త్ కార్డుల జీవోను అమలు చేసి హాస్పిటల్స్ లిస్టు వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా




ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రరావు దుర్గాదేవి సుగుణ రాజేంద్రన్ టీ జనార్ధన్ ఆర్ వెంకటనారాయణ బసవరాజు ఉపేందర్ రావు కాజా మొయినుద్దీన్ జానయ్య ఖమ్మం నగర శాఖ నాయకులు పి బసవరావు దొడ్డ రమేష్ యు వెంకటేశ్వర్లు జి ఆదినారాయణ పి నాగేశ్వరరావు గురవయ్య బాబు సత్యనారాయణ గోవిందు శంకర్రావు తోపాటు నగర శాఖ నాయకులు పెన్షనర్లు హాజరైనారు అనంతరం ఇటీవల ఉద్యోగ విరమణ చేసి సంఘంలో చేరిన సభ్యులను ఘనంగా సన్మానించారు .

# ఖమ్మం అర్బన్ ఎంఈఓను సస్పెండ్ చేయాలి



ఖమ్మం, (జనంసాక్షి) :

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో నిబంధనలకు విరుద్ధంగా యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, స్టేషనరీని అధిక ధరలకు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నారని, ఈ అక్రమాలను అరికట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఖమ్మం అర్బన్ ఎంఈఓను వెంటనే సస్పెండ్ చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న అక్రమ విక్రయాలపై యూఎస్ఎఫ్ఐ ఫిర్యాదు మేరకు ఖమ్మం అర్బన్ ఎంఈఓ తనిఖీలు నిర్వహించి యూనిఫాంలు, పుస్తకాలు, స్టేషనరీని సీజ్ చేసినప్పటికీ, మరుసటి రోజు నుంచే ఆయా పాఠశాలల్లో తిరిగి విక్రయాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయడంతో పాటు, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న సంబంధిత విద్యాశాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. వినతిపై అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బొట్ల సాగర్ మాట్లాడుతూ, విద్యను వ్యాపారంగా మార్చి ఇష్టానుసారంగా ఫీజులు పెంచడంతో పాటు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, స్టేషనరీని విద్యాహక్కు చట్టం, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయించడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థలో నాణ్యమైన మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ, కొందరు విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా శాఖ ప్రతిష్ఠ దెబ్బతింటోందన్నారు. పట్టణ ఎంఈఓ కార్యాలయానికి వెళ్తే "పాఠశాలల్లో ఉన్నారు" అని, పాఠశాలలకు వెళ్తే "కార్యాలయంలో ఉన్నారు" అని చెప్పి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు ఏ ఒక్క ప్రైవేట్ లేదా కార్పొరేట్ విద్యాసంస్థపై స్వచ్ఛందంగా తనిఖీలు నిర్వహించి విద్యా వ్యాపారాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బొట్ల శ్రావణ్, షేక్ అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి హైస్కూల్‌లో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం

**జంతువుల నుండి సంక్రమించే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన సదస్సు**

**మండల పశువైద్య శాఖ అధికారి డాక్టర్ జి నాగులు**



కామేపల్లి,జూలై 6 (జనంసాక్షి):

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కామేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జూనోసిస్ (జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులు)పై ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ మండల అధికారి డా.జి. నాగులు ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి.కామేపల్లి మండలం పశు వైద్య శాఖ అధికారి డా.నాగులు మాట్లాడుతూ, జంతువుల ద్వారా వ్యాపించే ముఖ్యమైన వ్యాధులు,వాటి లక్షణాలు నివారణ్ పాయాలపై సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా పెంపుడు జంతువులకు సకాలంలో టీకాలు వేయించడం,వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, కుక్క లేదా పిల్లి కరిచినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మనుషులు, జంతువులు, పర్యావరణం ఆరోగ్యంగా ఉంటేనే సమాజంలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటుందనే "వన్ హెల్త్ "భావన ప్రాముఖ్యతను ఆయన విద్యార్థులకు వివరించారు.



## ఈనెల 8వ తేదీన కేకే కమిటీతో భేటీ కానున్న పానుగోటి సంపత్ బృందం

భద్రాద్రి కొత్తగూడెం (06,సోమవారం):

తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమం కోసం ఏర్పాటైన కేకే కమిటీతో ఈనెల 8వ తేదీన హైదరాబాద్ అమరవీరుల జ్యోతి కార్యాలయంలో కేకే కమిటీతో సంపత్ ప్రత్యేకంగా భేటీ కానున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పానుగోటి సంపత్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న విద్యార్థి ఉద్యమ నాయకులతో ఈ భేటీ ఉంటుందన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులకు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి తగు సలహాలు,సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు.ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి, గ్యాంగ్ స్టార్, రౌడీషీట్ లు కేసుల పాలై, జైలు జీవితం గడిపిన విద్యార్థి నాయకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఉస్మానియా,కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకులతో సమావేశమైన కేకే నేతృత్వంలోని ఈ కమిటీ,తగు సూచనలు తీసుకున్న నేపథ్యంలో ఈనెల 8వ తేదీన పానుగోటి సంపత్ బృందం ఇచ్చే సలహాలు సూచనలతో తుది నివేదిక తయారు చేయనునట్లు వారు తెలిపారు.ఈ సమావేశానికి తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక నాయకత్వం వహించిన విద్యార్థి ఉద్యమ నాయకులు, తన సహచర విద్యార్థి ఉద్యమ నేతలు రానున్నట్లు వారు తెలిపారు.



## భాయి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**టిఆర్ఎస్ ,హెచ్ఎంఎస్**

కొత్తగూడెం జనంసాక్షి

జిల్లాలో ఈనెల 9, 10, 11 తేదీల్లో నిర్వహించే భాయి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జి డి.వీరన్న, హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ పిలుపునిచ్చారు. సోమవారం కొత్తగూడెం పట్టణంలో నిర్వహించిన భాయి బాట పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత సింగరేణి కార్మికుల సమస్యలు నేరుగా తెలుసుకోవడం కోసం బాయి బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, అశ్వరావుపేట, భద్రాచలం, సత్తుపల్లి నియోజకవర్గాల్లో కార్మికులు, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటారని అన్నారు. కార్మిక సమస్యలు పరిష్కరించేందుకు యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ప్రజలందరూ కల్వకుంట్ల కవిత పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు సారయ్య, టీఆర్ఎస్ నాయకులు వాసం రామకృష్ణ దొర, వాంకుడోత్ రవి,సోడెం వెంకట్,వి.సాగర్ ఊటూ నాయకులు క్రిష్ణ ప్రసాద్, ఆంజనేయులు, అశోక్, శ్రీలత, ఆసిఫ్, శ్రీను,పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సీపీఐ రాజకీయ శిక్షణ తరగతులు

**ప్రారంభించనున్న సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ**

భద్రాచలం జూలై 06 (జనంసాక్షి)

భద్రాచలంలో మంగళవారం నుంచి మూడు రోజులు పాటు సీపీఐ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. సోమవారం శిక్షణ తరగతుల ఏర్పాట్ల పర్యవేక్షణకు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సమకాలీన రాజకీయ అంశాలపై ప్రముఖులు ఇందులో విస్తృత బోధన చేయనున్నారని తెలిపారు. ఈ నెల 7, 8 తేదీల్లో గోదావరి కరకట్ట సమీపంలోని కమ్మ సత్రంలో, 9వ తేదీన రాఘవ నిలయం, రెడ్డ సత్రం లో జరిగే శిక్షణా తరగతులతోనే పార్టీ సిద్ధాంత పరిపుష్టి, బలోపేతం సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక శిక్షణా తరగతులలో ఇరు జిల్లాల నుంచి సుమారు 300 మంది సమితి సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ శిక్షణా తరగతులను సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ ప్రారంభించనున్నారని, ముఖ్య అతిథిగా సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొననున్నారని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు సాగే ఈ తరగతులలో రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి, ప్రొఫెసర్ యుగల్ రాయలు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మోహన్ రెడ్డి, సోమసుందర్, ఎస్ వేణుగోపాల్, చలసాని వెంకట రామారావు, భాగం హేమంతరావు, వి మల్లికార్జున్ రావులు పలు ముఖ్యమైన అంశాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారన్నారు. పార్టీ బలోపేతానికి ఎంతో ఉపయోగపడే ఈ శిక్షణా తరగతులను సిపిఐ శ్రేణులు, సమితి సభ్యులు హాజరై విజయవంతం చేయాలని సాబీర్ పాషా పిలుపునిచ్చారు.

## వైద్య ఖర్చులకు మేవా ఆర్థిక సాయం

బూర్గంపహాడ్ జూలై 06 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన ముస్లిం ఎంపవర్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (మేవా) ఆధ్వర్యంలో వైద్య చికిత్స పొందుతున్న ఇద్దరు నిరుపేదలకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన షేక్ ఆశ నోటి క్యాన్సర్‌తో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. గత డిసెంబర్‌లో మేవా సంస్థ ఆమెకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించగా, ప్రస్తుతం చికిత్స కొనసాగుతున్న నేపథ్యంలో మరోసారి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని సంస్థ ప్రతినిధులు అందజేశారు. అదేవిధంగా గౌతంపురానికి చెందిన షేక్ మహబూబ్ అలీ కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మేవా కమిటీ తరఫున ఆయనకు కూడా రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మేవా ప్రతినిధులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. సహకరించిన దాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, షేక్ ఆశ, షేక్ మహబూబ్ అలీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో మేవా అధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫా, గ్రామ పెద్ద షేక్ దస్తగిరి, మహమ్మద్ ఇమ్రాన్, సోహెల్ పాషా, ఖమర్, అబ్దుల్ సలీమ్, రెహమాన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల సర్ డేట్ ఆగస్టు 30 వరుకు పొడిగించాలి

## ఎన్నికల అధికారికి వినతిపత్రం..



**ఖమ్మం కార్పొరేషన్, జూలై 6( జనం సాక్షి )**
రాష్ట్రంలో జరుగుతున్న ఓటర్ల ఎన్యూమరేషన్ ( సర్) ప్రక్రియను మరో నెల రోజులపాటు పొడిగించాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ విజ్ఞప్తి చేశారు. పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఎన్నికల అధికారి కొండలరావు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సర్ ప్రక్రియ తీవ్ర జాప్యం, గందరగోళం నెలకొనిఉందని తెలిపారు. నగరంలోని సామాన్య ప్రజల్లో సరైన అవగాహన లేదని, ఫారాలు నింపే విషయంలో ప్రజలు అనేక అనుమానాలు, అపోహలకు లోనువుతున్నారు అని తెలిపారు. కొంతమంది ఇంకా పూర్తి స్థాయిలో అవగాహన రాలేదు అని తెలిపారు. ఓటర్ల అనుమానాలను నివృత్తి చేసే విషయంలో కొంత అవగాహన లోపం నగరంలో కనిపిస్తుంది అని తెలిపారు. వాస్తవ పరిస్థితుల్ని పరిగణనలోకి తీసుకుని సర్ గడువు మరో నెల రోజులపాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఒక్కో బూత్ లో దాదాపు 1200 ఓట్లు నుంచి 1500 ఓట్లు వున్న నేపధ్యంలో వున్న ఒక్క ఃబూ మీద పనిభారం పడుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. వారు పని ఒత్తిడితో ప్రతి ఇంటికి వెళ్ళి ఫాం నింపే పరిస్థితిలో లేరు అని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి ప్రతి బూత్ కు ఇద్దరు బి ఎల్ ఓ లను నియమించాలి అని డిమాండ్ చేశారు. బూత్ ఏరియాలో ఒక సెంటర్ లో కుర్చుని ఫాం లు తీసుకుంటున్నారు అని మరి అనారోగ్యంతో వుండే వారు, అంగవైకల్యం వున్న వారు సెంటర్ కు ఎలా వస్తారు అని ప్రశ్నించారు. 2002 సంవత్సరం ఓటు తో మార్కింగ్ చేసే ప్రక్రియలో తీవ్ర స్థాయిలో ప్రజలకు అనుమానాలు వున్నాయి అని ఈ విషయంపై అవగాహన వచ్చే విధంగా నగరంలో సభలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఓటర్ కు ఓటు ఉండే విధంగా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జబ్బర్, దొంగల తిరుపతిరావు, మీరా సాహిబ్, బోడపట్ల సుదర్శన్ , ఉపేందర్, ఇమామ్, భద్రం, జిల్లా ఉపేందర్, చిన్న హుస్సేన్, షఫీ తదితరులు పాల్గొన్నారు,



## ప్రకృతి విపత్తుల పై అవగాహన

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 6 (జనంసాక్షి)**
ప్రకృతి విపత్తులు ఎదురైనపుడు విద్యార్థులు పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తల పై అవగాహన చైతన్యాన్ని కలిగి ఉండాలని నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ హైదరాబాద్ ప్రాంతీయ ఇన్స్పెక్టర్ బెటైన్ సింగ్ విద్యార్థులకు సూచించారు.సోమవారం నాడు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సు లో ఎన్ డి.ఆర్ ఎఫ్ బృందం వరదలు, భూకంపాలనుంచి, ఎ ఏవిధంగా వ్యవహరించాలో పలు అంశాలపై విద్యార్థులకు సోదా హరణంగా వివరించారు. చాకచక్యంగా వ్యవహరించడం వలన,ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించ వచ్చని, గుండెనిబ్బరంతో విపత్తులను ఎదుర్కొనే మార్గాలను విద్యార్థుల భాగస్వామ్యం తో కార్యశాలను నిర్వహించారు.కార్యక్రమానికి డి.ఆర్.డి.ఎ ఏ పీ ఓ అజయ్ కుమార్ సమన్వయకర్త గా వ్యవహరించారు.రెస్క్యూ టీం సభ్యులు సందీప్ కుమార్ రెడ్డి, సుధీర్ , వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్ ,ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.పిచ్చయ్య ,డా.ఎం.వి.రమణ,డా.ధర్మయ్య, ఎన్.సి.సి కమాండెంట్ డా.ఓంకార్, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## అర్హత కలిగిన ఓటర్లకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలి

మధిర, జూలై 06 (జనంసాక్షి):
ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ప్రతి అర్హత కలిగిన ఓటు రక్షించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఐఆర్ (ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా మధిర మండలంలోని దెందుకూరు గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పరిశీలించారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, నమోదు ప్రక్రియను పరిశీలించి, ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు ఒక్క ఓటు కూడా కోల్పోకుండా, ప్రతి అర్హత కలిగిన ఓటరికి న్యాయం జరిగేలా గ్రామాలు, వార్డుల్లో నాయకులు సమన్వయంతో పనిచేయాలని నూతి సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, సూరం శెట్టి కిషోర్, కోట వెంకటకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు పులిబండ్ల చిట్టిబాబు, దెందుకూరు గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు ఉట్ల రాంబాబు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కుళ్ళిన అనాధ శవానికి అంత్యక్రియలు చేసిన గౌతమ బుద్ధ స్వచ్ఛంద సేవా సంస్థ

**అశ్వరావుపేట జులై6,(జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,దమ్మపేట మండలం లోని జమేదారు బంజర పరిసర అటవీప్రాంతంలో ఈ నెల 1 వ తేదీన మృతి చెందిన అనాద మహిళా మృతదేహానికి సోమవారం గౌతమ బుద్ద స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో అంత్యక్రియలు జరిపారు. స్థానిక పోలీసులు అనాద మృతదేహాన్ని గత మూడు రోజుల క్రితం అశ్వారావుపేట లోని ప్రభుత్వ వైద్యశాల కు పోస్టుమార్టం నిమిత్తం పంపించారు. మృతదేహానికి సంబందించిన బంధువులు ఎవరూ రాకపోవడంతో అనాదగా గుర్తించిన పోలీసులు మందలపల్లి కి చెందిన గౌతమ బుద్ద స్వచ్ఛంద సేవా సంస్థ సహాయాన్ని కోరారు. మందలపల్లి పంచాయతీ కార్యదర్శి ,పోలీసుల సమక్షంలో గౌతమ బుద్ద స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు అనాద మృతదేహానికి అంత్యక్రియలు జరిపారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు పాలడుగుల అబ్బులు ,షేక్ అజీమ్ , రొయ్యల కుమార్ ,జెసిబి సోము తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

**మధిర, జూలై 06 (జనంసాక్షి):**
మధిరలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందిన ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం ఓరియెంటేషన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కళాశాల విద్యా విధానం, నిబంధనలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. కళాశాల అందిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.డా. ఎస్. ఇందిర మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. డా. పి. సుజాత మాట్లాడుతూ ఉన్నత విద్య ప్రాముఖ్యతను వివరించి, ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను వెలికితీసేందుకు నిరంతరం కృషి చేయాలని కోరారు.అనంతరం అధ్యాపకులు కళాశాల అకాడమిక్ క్యాలెండర్, హాజరు నిబంధనలు, పరీక్షల విధానం, గ్రంథాలయ వినియోగం, విద్యార్థి సహాయ కార్యక్రమాలు, కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు ప్రథమ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రమాద బాధిత కుటుంబాలకు వసుధ ఫౌండేషన్ చేయూత..

**భద్రాచలం జూలై 06 (జనంసాక్షి)**
రోడ్డు ప్రమాదాల్లో కుటుంబ పెద్దలను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రెండు కుటుంబాలకు వసుధ ఫౌండేషన్ మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం అందించింది. కారు ప్రమాదంలో మృతి చెందిన మల్లెల సత్యసాయి (సన్నీ) భార్య స్వర్ణముఖి, టిప్పర్ ప్రమాదంలో మృతి చెందిన కాలర్ల వేణుగోపాల్ భార్య శ్రావణిలకు భద్రాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి దామోదర్ రావు చేతుల మీదుగా రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో దామోదర్ రావు మాట్లాడుతూ, సమాజంలో సేవా భావంతో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు అవసరమైన సమయంలో బాధిత కుటుంబాలకు చేయూత అందించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి సేవా



కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రవీంద్రనాథ్, సీసీ శ్రీనివాస్ రెడ్డి, వసుధ ఫౌండేషన్ బాధ్యులు శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# యరగండ్లపల్లిలో ఎస్ఐఆర్-2026పై అవగాహన కార్యక్రమం

## ప్రతి ఓటరు ఫారాలు సక్రమంగా నింపి అందజేయాలి :సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్

**మర్రిగూడ, జూలై 6 (జనంసాక్షి)**
మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో ఎస్ఐఆర్-2026 (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ మున్నయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 241, 242 పోలింగ్ కేంద్రాలను అధికారులు సందర్శించి, ఎన్యూమరేషన్ ప్రక్రియ అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో నవీకరించేందుకు ఎస్ఐఆర్-2026 ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, డూప్లికేట్ నమోదుల తొలగింపు వంటి అంశాలను ఈ ప్రక్రియలో సరిచేస్తామని వివరించారు. బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తారని, వాటిని సక్రమంగా నింపి తిరిగి అందించాలని గ్రామస్తులకు సూచించారు. ఓటు హక్కు కోల్పోకుండా ప్రతి అర్హుడూ ఈ ప్రక్రియలో భాగస్వామి కావాలని తహసీల్దార్ శ్రీనివాస్ కోరారు. బీఎల్ఓలు సేకరించిన వివరాలను యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని కూడా అధికారులు పరిశీలించారు. డిజిటల్ నమోదు వల్ల పారదర్శకత పెరిగి, తప్పిదాలకు అవకాశం తగ్గుతుందని ఎంపీడీఓ మున్నయ్య తెలిపారు. బీఎల్ఓలు బాధ్యతా యుతంగా విధులు నిర్వహించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్-2026 ప్రక్రియ ప్రతి ఓటరికి అత్యంత ముఖ్యమైనదని అన్నారు. ఫారాలు అందిన వెంటనే సరైన వివరాలతో నింపి బీఎల్ఓలకు అందజేయాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటర్ల జాబితా సక్రమంగా ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సందేహాలుంటే వెంటనే సంబంధిత బీఎల్ఓలను సంప్రదించాలని సూచించారు.





## కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణా పనులకు శంకుస్థాపన..

**కనగల్లు, జూలై 6 (జనంసాక్షి)**
కనగల్ గ్రామ కేంద్రంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పురోహితులచే భూమి పూజ కావించి పనులకు శంకుస్థాపన చేశారు. పూజల అనంతరం ఆలయ నిర్మాణము లో భాగస్వాములు కావడానికి గౌడ కుటుంబాలు ముందుకు వచ్చి తోచిన విధంగా చందాలను ప్రకటించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పిటిసి లు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, చిట్ల వెంకటేశం గౌడ్, స్థానిక సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్, ఉప సర్పంచ్ మండలి చంద్రయ్య,, మాజీ సర్పంచ్ చిట్ల లింగయ్య గౌడ్, నర్సింగ్ లక్ష్మయ్య గౌడ్ గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సైగా సీత పాండు బాధ్యతల స్వీకరణ..

**సంస్థాన్ నారాయణపురం. జులై 6. ( జనం సాక్షి):**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా సీత పాండు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన జగన్ బదిలీపై భువనగిరి సిసిఎస్ కు వెళ్లారు.ఆయన స్థానంలో భువనగిరి విఆర్ నుంచి సీతా పాండు సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై సీతా పాండు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల,పరిరక్షణకు, ప్రజలు ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పోలీసు శాఖకు సహకరించాలని, విజ్ఞప్తి చేశారు. సంస్థాన్ నారాయణపురాన్ని నేరరహిత మండలం గా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైన నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమని అన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ సేవలు చిరస్మరణీయము

హాలియా జనం సాక్షి జూలై 6
అనుముల మండల పరిధిలోని నాయుడు పాలెం, స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ కేంద్ర ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మంద సైదులు రావు గౌతమ్ ఆధ్వర్యంలో నాయుడు పాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రాము చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ ఆయన సేవలు చిరస్పరణీయమని దేశాభివృద్ధికి, సమాజ సంక్షేమానికి జీవితాంతం అంకితం చేసిన నేత అని గౌతమ్ అన్నారు. దేశ ఉప ప్రధానిగా, కేంద్ర రక్షణ, వ్యవసాయ, రైల్వే మంత్రిత్వ శాఖలలో చేసిన సేవలు ప్రత్యేకంగా గుర్తించి, ఆయన జీవితం నేటి యువతకు గొప్ప స్ఫూర్తినిచ్చే దార్శనికతనని చెప్పారు.జవాబుదారీ, సేవా మనోభావంతో మరియు సామాజిక సమరసత్వంతో ముందుకు రావాలన్నదే ఏజీణబీతీవవలజీని ఖీజీఎ ఆశయమని, ఆ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గౌతమ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముడావత్ చిరంజీవి, బాణావత్ కృష్ణ, షేక్ రషీద్, పోలేపల్లి నాగయ్య, కందుల రాంబాబు, షేక్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం శాంతియుత వాతావరణంలో ముగిసింది.

## గుర్రంపోడు కేజీబీవీలో సరికొత్తగా మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ కోర్సు ప్రారంభం

### - ప్రవేశాలకు, తాత్కాలిక బోధనా సిబ్బంది కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**గుర్రంపోడు , జులై 06, (జనంసాక్షి)**




గుర్రంపోడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో సరికొత్తగా మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (మహిళా ఆరోగ్య కార్యకర్త) కోర్సును ప్రారంభిం చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పాఠశాల ప్రత్యేక అధికారిణి డి. విజయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు ఈ కోర్సులో చేరడానికి అర్హులని పేర్కొన్నారు. కేవలం 40 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున, ఆసక్తి గల విద్యార్థినులు ఆలస్యం చేయకుండా వెంటనే తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు.ఈ కోర్సును బోధించడానికి తాత్కాలిక పద్ధతిలో పనిచేసేందుకు ఒక మహిళా గెస్ట్ అధ్యాపకురాలి పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. నర్సింగ్ విభాగంలో ఎమ్మెస్సీ నర్సింగ్ విద్యా అర్హత కలిగిన వారు లేదా బీఎస్సీ నర్సింగ్ తో పాటు 10 సంవత్సరాల పని అనుభవం ఉన్న మహిళా అభ్యర్థులు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చు.అర్హత మరియు ఆసక్తి గల మహిళలు ఈ నెల జులై 9వ తేదీ లోగా గుర్రంపోడు కస్తూర్బా పాఠశాలలో నేరుగా తమ దరఖాస్తులను అందజేయాలని ప్రత్యేక అధికారిణి విజయశ్రీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## పాలిటెక్నిక్ ల్యాండ్ స్కేప్ డిజైనింగ్ కోర్సులో ప్రవేశానికై స్పాట్ అడ్మిషన్లు

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల నందు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుందని ఆ కళాశాల ప్రిన్సిపల్ కె. సుజాత ఒక ప్రకటనలో తెలిపారు.ల్యాండ్ స్కేప్ డిజైనింగ్ బ్రాంచ్ లో ఇంకా 49 సీట్లు ఉన్నట్లు తెలిపారు.ఆసక్తి కలిగిన పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినిలు ఈ నెల 8వ తేదీ వరకు నేరుగా ప్రవేశం పొందుటకు అవకాశం కలదన్నారు.విద్యార్దినీలకు హాస్టల్ వసతి కలదని తెలిపారు.మరిన్ని వివరాలకు సెల్ నంబర్స్ 9866385292, 9394744491లలో సంప్రదించవచ్చని తెలిపారు.



## సాయిబండతాండలో సీసీటీవీ కెమెరాల ప్రారంభం

### భద్రత కోసం గ్రామస్థుల సహకారం అవసరం:ఎస్ఐ రాంబాబు

**మర్రిగూడ, జూలై 6 (జనం సాక్షి)**
మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుదభక్షుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సాయిబండతాండలో ఆదివారం సీసీటీవీ నిఘా కెమెరాలను మర్రిగూడ ఎస్ఐ రాంబాబు ప్రారంభించారు. గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయడం, నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ, సీసీటీవీ కెమెరాలు దొంగతనాలు, గొడవలు వంటి ఘటనలను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు కూడా ఇవి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి, ఆధారాలు సేకరించడానికి సీసీటీవీ ఫుటేజ్ ఎంతో దోహదపడుతుందని వివరించారు.
అనంతరం గ్రామస్థులకు సీసీటీవీ కెమెరాల లైవ్ ఫుటేజీని ప్రదర్శించి వాటి పనితీరును వివరించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కెమెరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ధ్వంసం చేయవద్దని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీపీవో ఎం. అనిల్, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రామన్నపేట నూతన ఎస్ఐగా సతీష్ బాధ్యతల స్వీకరణ

**రామన్నపేట, జూలై 6 (జనంసాక్షి):**
రామన్నపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా సతీష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నూతన ఎస్ఐ కి పోలీస్ సిబ్బంది, స్థానికులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.



# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇచ్చే వరకు ఆందోళనలు

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల అధ్యక్షుడు షేక్ రసూల్ హెచ్చరిక**

**తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ కార్యాలయాల ముట్టడి**

**నార్కెట్‌పల్లి - అద్దంకి రహదారిపై రాస్తారోకో**



**మాడుగులపల్లి, జులై 6 ( జనంసాక్షి):** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 75 శాతం ఫీజు రాయితీ కల్పించే వరకు దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల అధ్యక్షుడు ఎస్.కే. రసూల్, ప్రధాన కార్యదర్శి దర్శనం రాంబాబు హెచ్చరించారు సోమవారం మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో తహసీల్దార్, ఎంపీడీవో, ఎం ఈ ఓ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు అనంతరం నార్కెట్‌పల్లి - అద్దంకి రహదారిపై జర్నలిస్టులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో మిన్నంటుతున్న ఫీజుల వల్ల జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫీజులు కట్టలేక కొందరు పిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో కలెక్టరేట్, డీఈఓ ఆఫీసుల్లో వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందని మండిపడ్డారు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీకి సర్క్యులర్లు జారీ చేసినట్లు గుర్తుచేశారు నల్లగొండ జిల్లాలోనూ తక్షణమే 75 శాతం రాయితీ ఉత్తర్వులు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుఅనంతరం మండల విద్యాధికారి (ఎంఈఓ) వెంకటమ్మకు వినతిపత్రం అందజేశారు దీనిపై ఎంఈఓ సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే వేములపల్లి అధ్యక్షుడు షేక్ మౌలాలి, ఉపాధ్యక్షుడు పొదిల నాగరాజు, చిట్యాల సురేందర్, బొంగర్ల శ్రీనివాస్, చెరుకుపల్లి రాజు, బుర్రి కొండ, సైదులు, శ్రవణ్ కుమార్, పెరుమల్ల భరత్ కుమార్, షేక్ అఫ్జల్, ఎస్.ఎన్. రెడ్డి, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**నల్లగొండ ప్రతినిధి, జులై 6,(జనంసాక్షి):** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని సూచించారు. అలాగే వివిధ శాఖల్లో ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగుల పూర్తి వివరాలను వెంటనే సమర్పించాలని అధికారులను కోరారు. ఈ వారపు ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 56, ఇతర శాఖలకు 40 ఫిర్యాదులు అందగా, మొత్తం 96 వినతులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, డీఆర్ఓ దశరథ్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

## జర్నలిస్టుల చిన్నారులకు 50% ఫీజు రాయితీ వెంటనే అమలు చేయాలి

హాలియా జనం సాక్షి జూన్ 6

నా గార్జునసాగర్: టీడబ్ల్యూజేఎఫ్ (ఐజేయూ) నల్గొండ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల పిల్లలకు పాఠశాల, కళాశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హాలియా లో నిరసన నిర్వహించారు. అనంతరం నిరసనకారులు అనుముల మండలి తహసీల్దార్ చందర్ రావు, మండల విద్యాధికారి రామచంద్ర నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.జర్నలిస్టు సంఘం నాయకులు మాట్లాడుతూ, సమాజానికి నిరంతరం సేవలందించే జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం విద్యారంగంలో ప్రత్యేక సహాయం చేయాలని కోరారు. ముఖ్యంగా ఆర్థికంగా ఇబ్బందులతో ఎదుర్కొంటున్న వారి పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా తక్షణమే ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అధ్యక్షుడు బండ శ్రీధర్ రెడ్డి (జీ న్యూస్ తెలుగు), ప్రధాన కార్యదర్శి వనమాల కోటయ్య (బీఆర్‌కే న్యూస్), జానారెడ్డి (99 టీవీ), చందు (సీవీఆర్ న్యూస్), రవీందర్ రెడ్డి (ఐ న్యూస్) తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి : ఎస్ఎఫ్ఐ

**కలెక్టరేట్ ముట్టడి నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ? పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, ఉపాధ్యాయుల నియామకాలు, ఫీజు నియంత్రణ చట్టంపై డిమాండ్**



భువనగిరి, జులై 6 (జనంసాక్షి) ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని, విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముట్టడించి, పరిపాలన అధికారి అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు, జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటికీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పూర్తిస్థాయిలో అందలేదన్నారు. జిల్లాలో అనేక పాఠశాలలు శిథిలావస్థకు చేరాయని, వర్షాకాలంలో విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి నెలకొన్నందున కొత్త భవనాల నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

## గురుకులాల్లో విద్యార్థినులకు నాణ్యమైన వసతులు కల్పించాలి

**జిల్లా విజిలెన్స్అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు యేకుల అనిత సురేష్**

కొండమల్లేపల్లి, జులై 6 (జనంసాక్షి): కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జ్యోతి బాపులే మహిళా గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు నాణ్యమైన విద్యతోపాటు ప్రభుత్వ మెనూ ప్రకారం పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు యేకుల అనిత సురేష్ అన్నారు. సోమవారం ఆమె పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థినుల వసతి గృహాలను, వంటగదులను, డైనింగ్ హాల్‌ను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న విద్యా ప్రమాణాలు, మెనూ ప్రకారం అందిస్తున్న పౌష్టికాహారం, తాగునీటి వసతి తదితర నాణ్యతలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ కమిటీ సభ్యులు విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడి వారికి విద్య యొక్క ప్రాముఖ్యతను ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో చదువు ఏ విధంగా తోడ్పడుతుందో క్లుప్తంగా వివరించారు. అనంతరం విద్యార్థినులలో ఆత్మవిశ్వాసాన్ని నింపేలా ప్రత్యేక మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కమిటీ సభ్యులు యేకుల అనిత సురేష్ పేర్కొన్నారు. విద్యార్థినుల ఆరోగ్య విషయాలపై ఉపాధ్యాయులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని క్యాంపస్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల అధ్యాపక బృందం, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కౌన్సిల్‌కు తెలియకుండా టెండర్లు:పారదర్శకత లేదంటూ వైస్ చైర్మన్ వెంకన్న

మోత్కూరు జూలై 6 (జనం సాక్షి)

మోత్కూరు మున్సిపాలిటీలో రూ.15 కోట్ల అభివృద్ధి పనుల టెండర్ల వ్యవహారం రాజకీయ వివాదానికి దారితీసింది. టెండర్ల ప్రక్రియను కౌన్సిల్‌కు తెలియకుండా రహస్యంగా నిర్వహించారని, ఎన్నికైన కౌన్సిలర్లను పూర్తిగా పక్కనబెట్టి మున్సిపల్ కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరించారని మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్నతో పాటు పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు.మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు కమిషనర్, చైర్‌పర్సన్ వ్యవహారశైలిపై తీవ్ర విమర్శలు చేశారు. జూన్ 29న కౌన్సిలర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రూ.15 కోట్ల టెండర్ల నోటిఫికేషన్ జారీ చేశారని వెంకన్న ఆరోపించారు. గతంలో కూడా ఇదే తరహాలో ఒకే టెండర్‌కు అవకాశం కల్పించగా, మెజారిటీ కౌన్సిలర్లు వ్యతిరేకించడంతో దానిని రద్దు చేయాల్సి వచ్చిందని గుర్తు చేశారు.

ఎన్నికల సమయంలో అన్ని 12 వార్డుల్లో సీసీ రోడ్లు, మోరీలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్రజలకు హామీ ఇచ్చామని, ప్రస్తుతం ఆ నిధులను వార్డుల అవసరాలకు కాకుండా ఇతర ప్రాంతాలు, ప్రైవేట్ వెంచర్లలో రోడ్లు, ప్రహరీ గోడల నిర్మాణానికి మళ్లిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రతి వార్డుకు సమానంగా నిధులు కేటాయించే వరకు ఈ టెండర్లను అంగీకరించబోమని స్పష్టం చేశారు.మున్సిపాలిటీలో నెల రోజులుగా కౌన్సిల్ సమావేశం నిర్వహించని కమిషనర్‌కు టెండర్ల విషయంలో మాత్రం ఎందుకంత తొందర అని వెంకన్న ప్రశ్నించారు. మున్సిపాలిటీ ఖాతాలో ఉన్న నిధుల వివరాలు, వాటి వినియోగంపై పూర్తి సమాచారం కౌన్సిలర్లకు ఇవ్వడం లేదని, గత రెండు నెలల్లో రూ.45?50 లక్షల వరకు కౌన్సిల్‌కు తెలియకుండా డ్రా చేశారని ఆరోపించారు. మున్సిపల్ పాలనలో ఎన్నికైన ప్రజాప్రతినిధుల కంటే ఇతరుల జోక్యం పెరిగిందని, చైర్‌పర్సన్ స్థానంలో ఆమె భర్త వ్యవహారాలు నడిపిస్తున్నారని విమర్శించారు. కమిషనర్ హైదరాబాద్ నుంచి రాకపోకలు సాగిస్తూ స్థానికంగా అందుబాటులో ఉండడం లేదని కూడా ఆరోపించారు. 10వ వార్డు కౌన్సిలర్ నల్ల మధు మాట్లాడుతూ, టెండర్ల ప్రక్రియలో పారదర్శకత పూర్తిగా లోపించిందన్నారు. సోలార్ ప్లాంట్ అనుమతులు, సిబ్బంది నియామకాలు, కోతుల నివారణ పనులు, పెండింగ్ బిల్లులు, మున్సిపల్ నిధుల వినియోగం వంటి అంశాల్లో కూడా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, రూ.15 కోట్ల టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేసి కౌన్సిల్ నిర్ణయాల మేరకు కొత్త టెండర్ల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు కురిమిల్ల ప్రమీల, సుల్తాన్ స్వామి, బీసు శ్రీకాంత్, కారుపోతుల వెంకన్న, మెంట రమణ తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ స్పందన లభించలేదు ఈ ఆరోపణలపై మున్సిపల్ కమిషనర్ జి. నర్సయ్యను వివరణ కోరేందుకు పలుమార్లు ఫోన్‌లో సంప్రదించడానికి ప్రయత్నించినప్పటికీ ఆయన స్పందించలేదు. ఫోన్ కాల్స్‌కు సమాధానం ఇవ్వలేదని తెలిపారు. పట్టణ ప్రజలు కూడా తమ సమస్యలపై ఫోన్ చేసినా కమిషనర్ స్పందించడం లేదని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.